విలేకరులు కావలెను
పవర్ జాతీయ తెలుగు దినపత్రికలో
పనిచేయుటకు విలేకరులు కావలెను.
ఆసక్తి కలవారు, అనుభవం కలవారుసంప్రదించగలరు.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీగా ఆర్‌సీ ఇంచార్జీలు, మండలాలవారీగా విలేకరులు కావలెను
సీనియర్లకు ప్రాధాన్యత, కొత్తవారికి అవకాశం ఉంటుంది
ఇంచార్జ్ : పొన్నం మహేష్‌గౌడ్
90004 88885

Dr.PRK

# పవర్

పోరాడితే పోయెదేమీ లేదు బానిస సంకెళ్ళు తప్ప

రామకృష్ణ హాస్పిటల్స్
పక్షవాతం, డిస్క్ సమస్యలు,
నడుమునొప్పి
మెడ నొప్పులకు
పూర్తి చికిత్స కలదు.
నిరుపేదలకు ఉచిత వైద్యం



రామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్
విజయ టాకీస్ దగ్గర, హనుమాన్ టెంపుల్ లైన్, హనుమకొండ
సెల్: 9849485100

సంపుటి : 01 సంచిక : 321 | శుక్రవారం 21 ఆగస్టు 2026 | పేజీలు : 4 | వెల : 4

## కొండా ఫ్యామిలీపై రేవంత్ రెడ్డి సీరియస్.. చర్యలు తప్పవని హెచ్చరిక!

### క్రమశిక్షణ ఉల్లంఘనగా పరిగణించిన కాంగ్రెస్ అధిష్ఠానం

### కఠిన చర్యలు తప్పవని పార్టీ ముఖ్య నేతలకు స్పష్టం చేసిన సీఎం

హైదరాబాద్, పవర్ న్యూస్



మంత్రి కొండా సురేఖ కుమార్తె సుస్మితా పటేల్ వ్యవహారంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్రంగా స్పందించారు. పార్టీలో క్రమశిక్షణారాహిత్యాన్ని ఏమాత్రం సహించేది లేదని, బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని ఢిల్లీ పర్యటన నుంచే ముఖ్య నేతలకు ఆయన గట్టి హెచ్చరికలు పంపినట్లు తెలిసింది. ఈ వ్యవహారాన్ని కాంగ్రెస్ అధిష్ఠానం కూడా అత్యంత తీవ్రంగా పరిగణిస్తున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.మూడు రోజుల క్రితం సీఎం రేవంత్ రెడ్డి ఉమ్మడి వరంగల్ జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా పరకాలలో జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. తద్వారా రేవూరి అభ్యర్థిత్వాన్ని దాదాపు ఖరారు చేస్తూ స్పష్టమైన సంకేతాలిచ్చారు. అయితే, ముఖ్యమంత్రి తీసుకున్న ఈ నిర్ణయాన్ని సవాల్ చేసేలా.. ఆ మరుసటి రోజే మంత్రి కొండా సురేఖ కుమార్తె సుస్మితా పటేల్ పరకాల నియోజకవర్గంలో సభ నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే రేవూరిపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. అంతేకాకుండా, వచ్చే ఎన్నికల్లో పరకాల నుంచి తానే పోటీ చేస్తానని ప్రకటించుకోవడం కాంగ్రెస్ పార్టీలో తీవ్ర ప్రకంపనలు సృష్టించింది.ఈ విషయంపై పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ స్పందిస్తూ.. "సుస్మిత వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణిస్తున్నాం. ఎవరికి వారు పోటీ చేస్తామని ప్రకటించుకోవడం సరికాదు. పార్టీకి వ్యతిరేకంగా ఎవరు మాట్లాడినా క్రమశిక్షణ చర్యలు తప్పవు. మంత్రి సురేఖ వివరణను పరిశీలించాక తదుపరి చర్యలపై అధిష్ఠానం నిర్ణయం తీసుకుంటుంది" అని స్పష్టం చేశారు.

## రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఘన నివాళులు

### దేశ యువతకు స్ఫూర్తి రాజీవ్ గాంధీ: డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ

హనుమకొండ, ఆగస్టు 20: పవర్ న్యూస్





కాంగ్రెస్ పార్టీ డీసీసీ భవన్, హనుమకొండలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఇనుగాల వెంకటరామారెడ్డి గారి ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే నాగరాజు గారు హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మాట్లాడుతూ, రాజీవ్ గాంధీ దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని నమ్మిన దూరదృష్టి కలిగిన నాయకుడని అన్నారు. ఆధునిక భారత నిర్మాణానికి, సాంకేతిక రంగ అభివృద్ధికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు.కంప్యూటర్, టెలికమ్యూనికేషన్ రంగాలకు ప్రాధాన్యతనిస్తూ భారతదేశాన్ని 21వ శతాబ్దం వైపు నడిపించేందుకు రాజీవ్ గాంధీ చేసిన కృషి దేశ ప్రగతికి బలమైన పునాది వేసిందన్నారు. యువతకు రాజకీయాల్లో, దేశ నిర్మాణంలో మరింత అవకాశాలు కల్పించేందుకు ఆయన కృషి చేశారని తెలిపారు.దేశ సమగ్రత, ప్రజాస్వామ్య విలువలు, శాంతి, సాంకేతిక అభివృద్ధి కోసం రాజీవ్ గాంధీ చేసిన సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ పిలుపునిచ్చారు.రాజీవ్ గాంధీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు.



## అమిత్ షా అధ్యక్షతన

# సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశం

### భారత్ నిర్మాణంలో దక్షిణాది కీలక శక్తిగా ఎదగాలి

### హజరైన ఏపీ, తమిళనాడు, కర్ణాటక, కేరళ, పుదుచ్చేరి సీఎంలు




మహాబలిపురం, పవర్ న్యూస్

హోంమంత్రి అమిత్ షా అధ్యక్షతన సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశం మహాబలిపురంలో జరిగింది. ఈ సమావేశంకు ఏపీ సీఎం చంద్రబాబు, తమిళనాడు, కర్ణాటక, కేరళ, పుదుచ్చేరి సీఎంలు హాజరయ్యారు. సమావేశంలో ఏపీ సహా దక్షిణాది రాష్ట్రాల అభివృద్ధి గురించి సీఎం చంద్రబాబు ప్రస్తావించారు. రాష్ట్రాల మధ్య విశ్వాసం, పరస్పర సహకారంతో సమస్యల పరిష్కారం జరగాలని సీఎం సూచించారు. దక్షిణాది రాష్ట్రాల్లో ఉమ్మడి లాజిస్టిక్స నెట్‌వర్క్, డ్రై పోర్టులు ఏర్పాటు చేయాలని సూచించారు. దక్షిణాది విద్యుత్ గ్రిడ్‌ను జాతీయ గ్రిడ్‌తో అనుసంధానించడంతోపాటు దక్షిణాది రాష్ట్రాల యూనివర్సిటీలు, స్కిల్లింగ్ సంస్థలతో ఉమ్మడి కన్సార్టియం ఏర్పాటు చేయాలని స్పష్టం చేసారు. విపత్తుల సమయంలో రాష్ట్రాలు పరస్పరం సహకరించుకునే మ్యూచువల్ ఎయిడ్ ఫోర్స్

..మిగతా 2లో

### నీట్ నిరసనలపై సుప్రీంకోర్టు

# కీలక నిర్ణయం

పోలీసుల చర్యలపై ఐదుగురు సభ్యులతో విచారణ కమిటీ

జంతర్‌మంతర్‌లో పోలీసుల చర్యలపై సుప్రీంకోర్టు కీలక నిర్ణయం

ఐదుగురి సభ్యులతో విచారణ కమిటీ ఏర్పాటు చేసిన సుప్రీంకోర్టు-

ఆందోళనకారులపై పోలీసుల చర్యలను విచారించనున్న కమిటీ

న్యూఢిల్లీ, పవర్ న్యూస్

నీట్ పేపర్ లీకేజీ వ్యవహారానికి వ్యతిరేకంగా చలో పార్లమెంట్ చేపట్టిన ఆందోళనకారులపై పోలీసులు బలప్రయోగం చేశారనే ఆరోపణలపై విచారణ జరిపేందుకు సుప్రీం కోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. ఇందుకోసం ఐదుగురు సభ్యులతో కూడిన అత్యున్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జాయమాల్య బాగ్చి, జస్టిస్ వి.మోహనతో కూడిన

..మిగతా 2లో






### పిల్లలపై ఎలాంటి

# ఒత్తిడి పడకూడదు

త్రిభాషా విధానంపై సుప్రీంకోర్టు

సీబీఎస్ఈ విధానాన్ని ప్రవేశపెట్టడంలో తప్పు లేదన్న సుప్రీంకోర్టు

అయితే దాన్ని అమలు తీరుపైనే ఆందోళనలని వ్యాఖ్యలు

ఏ భాషనైనా నేర్చుకోవడం ఒక గొప్ప ఆస్తిగా పేర్కొన్న దేశ అత్యున్నత న్యాయస్థానం

న్యూఢిల్లీ, పవర్ న్యూస్

సీబీఎస్ఈ త్రిభాషా విధానంపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ విధానం వల్ల పిల్లలపై ఎలాంటి ఒత్తిడి పడకూడదని పేర్కొంది. 9వ తరగతి విద్యార్థులు మూడు భాషలను అభ్యసించడాన్ని తప్పనిసరి చేస్తూ సీబీఎస్ఈ తీసుకొచ్చిన విధానం వల్ల తలెత్తే సమస్యలకు పరిష్కారం కనుగొనాల్సిన

..మిగతా 8లో

### 22ఏ సమస్యపై

# ప్రతి ఫిర్యాదుకు పరిష్కారం

కాల్ సెంటర్‌కు వచ్చిన ఫిర్యాదు పరిష్కారమే లక్ష్యం

ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండకూడదు

అధికారులకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశం

హైదరాబాద్, పవర్ న్యూస్




22ఏ నిషేధిత భూముల అంశంలో ప్రజలకు పూర్తి భరోసా కల్పించే దిశగా రెవెన్యూ శాఖ చర్యలను మరింత వేగవంతం చేసిందని కాల్ సెంటర్‌కు వచ్చే ప్రతి దరఖాస్తును కేవలం ఒక ఫిర్యాదుగా కాకుండా ఒక బాధ్యతగా తీసుకోవాలని, సమస్య పరిష్కారమయ్యే వరకు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. విషయంలో ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి గారు స్పష్టం చేశారు. నిజమైన హక్కుదారులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని, అర్హత ఉన్న ప్రతి దరఖాస్తుదారుడికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. 22ఏ ఫిర్యాదులకు సంబంధించి ఏర్పాటు చేసిన కాల్ సెంటర్‌కు

..మిగతా 2లో



### తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి ఇంట్లో

## భారీగా ఆస్తులు గుర్తించిన ఏసీబీ

2లో..

# నీట్ నిరసనలపై సుప్రీంకోర్టు కీలక నిర్ణయం

మొదటి పేజీ తరువాయి...

ధర్మాసనం ఈ మేరకు నిర్ణయించింది. సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఆర్ సుభాశ్ రెడ్డి ఈ కమిటీకి నేతృత్వం వహించనున్నారు. ఆయనతో పాటు పంజాబ్–హరియాణా హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ఆర్‌కే ఝా, దిల్లీ హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ శలిందర్ కౌర్, సీబీఐ మాజీ డైరెక్టర్ ఆర్‌కే శుక్లా, మేఘాలయ మాజీ డీజీపీ ఎల్‌ఆర్ బిష్ణోయ్ కమిటీ సభ్యులుగా ఉన్నారు.

**ఆందోళనకారులపై పోలీసుల చర్యలను విచారించనున్న కమిటీ**

ఈ కమిటీ ప్రధానంగా రెండు కోణాల్లో సమగ్ర విచారణ చేపట్టనుంది. మొదటగా పోలీసుల చర్యలపై వచ్చిన ఆరోపణలు, నిరసనకారులపై పెల్లెట్ గన్స్, ఎలక్ట్రిక్ లాఠీలు, టియర్ గ్యాస్ ప్రయోగం, లాఠీఛార్జి వంటి తీవ్రమైన చర్యలపై విచారణ జరపనుంది. మహిళా నిరసనకారులపై హింస, పోలీసుల నిఘా వ్యవహారాలు, అల్లర్లను నియంత్రించే క్రమంలో అవసరానికి మించి భద్రతా బలగాలు వ్యవహరించాయా అన్న కోణంలో విచారణ చేయనుంది. మరోవైపు ఆందోళనకారుల వల్ల విధుల్లో ఉన్న పోలీసు సిబ్బందిపై జరిగిన దాడులు, హింసాత్మక ఘటనలు, నిరసనల పేరుతో జరిగిన ప్రభుత్వ, ప్రజా ఆస్తుల ధ్వంసంపైనా ఉన్నతస్థాయి కమిటీ విచారణ జరపనుంది.

"ఈ అత్యున్నత స్థాయి విచారణ కమిటీని (న్యూజుజ) ఏర్పాటు చేసేటప్పుడు సభ్యుల వ్యక్తిగత నైపుణ్యం, అనుభవం,




కమిటీలోని వైవిధ్యం వంటి అనేక అంశాలను పరిగణనలోకి తీసుకున్నాం. న్యూజుజ చేసే సిఫార్సులు ఈ న్యాయస్థానానికి ఎంతో విలువైన సహాయాన్ని అందిస్తాయి. తగిన పరిశీలన అవసరమైన అన్ని అంశాలపై కమిటీ సమగ్ర అంచనాను చేపట్టగలదని మాకు నమ్మకం ఉంది. అదేవిధంగా పోలీసు అధికారులు, భద్రతా సిబ్బంది వల్ల నిరసనకారులకు తీవ్రమైన హాని, గాయాలు కలిగినట్లు వచ్చిన ఆరోపణలపై కూడా న్యూజుజ అంచనా వేయవచ్చు. అలాగే, అటువంటి అకృత్యాలకు దారితీసిన పరిస్థితులు, అందుకు బాధ్యులైన వ్యక్తులు, బలాన్ని ప్రయోగించేటప్పుడు ఏవైనా చట్టాలు, నిబంధనలు లేదా ప్రమాణాలు ఉల్లంఘించారా? వంటి అంశాలను కూడా విచారించవచ్చు" అని ధర్మాసనం పేర్కొంది. న్యూజుజ చేపట్టే విచారణ ఒక్కసారి మాత్రమే చేసే ప్రక్రియగా పరిమితం కాకూడదని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ అంశాలపై నిరంతర, క్రమబద్ధమైన సమీక్షను చేపట్టాలని, అలాగే తమకు మధ్యంతర నివేదికలను ఎప్పటికప్పుడు సమర్పించాలని కమిటీని ఆదేశించింది.

నీట్ పరీక్ష పేపర్ లీకేజీ ఆరోపణలపై అప్పటి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, పరీక్షా విధానంలో విస్తృత సంస్కరణలు కోరుతూ కాక్రోచ్ జనతా పార్టీ (జజీూ) ఆందోళనలకు పిలుపునిచ్చింది. ఈ క్రమంలోనే జూలై 20న దిల్లీలో జజీూ ఆధ్వర్యంలో పార్లమెంటు వైపు జరిగిన ర్యాలీలో నిరసనకారులు– భద్రతా సిబ్బంది మధ్య ఘర్షణలు జరిగాయి. పార్లమెంటు వైపు వెళ్లడానికి ప్రయత్నించిన గుంపులను చెదరగొట్టడానికి భద్రతా సిబ్బంది లాఠీలు, బాష్పవాయువు షెల్స్‌ను ఉపయోగించారు. ఆ తర్వాత నిరసనకారులను పోలీసు సిబ్బంది దురుసుగా ప్రవర్తిస్తున్నట్లుగా ఉన్న అనేక వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఆందోళనల్లో మితిమీరిన బలప్రయోగం జరిగిందనే ఆరోపణలకు దారితీసింది. ఈ క్రమంలోనే దీనిపై పిటిషన్ దాఖలు చేయగా సుప్రీం విచారణ చేపట్టి తాజాగా అత్యున్నత స్థాయి విచారణ కమిటీని నియమించింది.

# మార్కా విజయ్ గౌడ్ గారికి జన్మదిన శుభాకాంక్షలు.. డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ



పవర్ న్యూస్

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మాట్లాడుతూ, మిత్రులు మార్కా విజయ్ గౌడ్ గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ప్రజలతో స్నేహపూర్వకంగా ఉంటూ, అందరితో కలిసిమెలిసి ఉండే మార్కా విజయ్ గౌడ్ గారు భవిష్యత్తులో మరింతగా ప్రజాసేవలో రాణించాలని, ఆయనకు మంచి అవకాశాలు లభించి మరిన్ని విజయాలు సాధించాలని డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ ఆకాంక్షించారు. ఈ జన్మదినం ఆయన జీవితంలో కొత్త ఆనందం, ఉత్సాహం, విజయాలకు నాంది కావాలని కోరుకుంటూ మరోసారి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి ఇంట్లో భారీగా ఆస్తులు గుర్తించిన ఏసీబీ

హైదరాబాద్, పవర్ న్యూస్

హైదరాబాద్‌లో మరో అవినీతి అధికారిపై ఏసీబీ అధికారులు కొరడా ఝుళిపించారు. ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారన్న ఆరోపణలపై తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి నివాసాలు, కార్యాలయాలకు సంబంధించిన పలు ప్రాంతాల్లో ఏసీబీ అధికారులు ఏకకాలంలో సోదాలు నిర్వహించారు. మొత్తం 15 ప్రాంతాల్లో జరిపిన ఈ తనిఖీల్లో కీలక పత్రాలు, ఆస్తులకు సంబంధించిన వివరాలను అధికారులు సేకరించారు. ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టారన్న ఆరోపణలతో అధికారి శ్రీనివాస్ రెడ్డిపై ఏసీబీ అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. భారీగా అక్రమాస్తుల గుర్తింపు : ఎమ్మార్వో శ్రీనివాస్‌రెడ్డికి సంబంధించి ఏసీబీ నిర్వహించిన తనిఖీల్లో అధికారులు భారీ మొత్తంలో ఆస్తులు గుర్తించారు. వీటితో పాటు కిలోకు పైగా బంగారం శ్రీనివాసరెడ్డి 7 బ్యాంకు ఖాతాల్లో రూ.8 లక్షలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. 8 ప్లాట్లు, యాచారంలో 10 ఎకరాల భూమితో పాటు హస్తినాపురంలో మూడంతస్తుల భవనం ఉన్నట్లు దర్యాప్తులో తేలింది. శ్రీనివాసరెడ్డి ఇంట్లో రూ.4 లక్షలు, 3 కార్లు, 3 ద్విచక్రవాహనాలు గుర్తించారు. ఓ బారులో కుమారుడి పేరిట రూ.86 లక్షలు పెట్టుబడి కూడా పెట్టినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. శ్రీనివాసరెడ్డి ఆస్తుల విలువ బహిరంగ మార్కెట్‌లో రూ.100 కోట్లకు పైగా ఉంటుందని అంచనా. శంషాబాద్ తహసీల్దార్‌గా : ప్రస్తుతం ఇబ్రహీంపట్నం ఆర్డీవో కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ రెడ్డి గతంలో మహేశ్వరం, బాలాపూర్, శంషాబాద్ తహసీల్దార్‌గా పనిచేశారు. ఈ క్రమంలో ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఏసీబీ అధికారులు ఇవాళ ఏకకాలంలో 15 చోట్ల సోదాలు చేపట్టారు. హైదరాబాద్‌తో పాటు శ్రీనివాస్ రెడ్డికి సంబంధించిన పలు ప్రాంతాల్లో అధికారులు తనిఖీలు కొనసాగించారు. ప్రస్తుతం ఎమ్మార్వో శ్రీనివాసరెడ్డిని కోర్టు ముందు హాజరుపరిచి తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు ఏసీబీ డీఎస్పీ వివరించారు. ఆస్తుల వివరాలు, పత్రాలు బయటపడే అవకాశం : ఎల్బీనగర్ నియోజకవర్గం లోని హస్తినాపురం డివిజన్ పరిధి సంతోషిమాత కాలనీలో ఉన్న శ్రీనివాస్ రెడ్డి నివాసంలోనూ ఏసీబీ అధికారులు సోదాలు చేపట్టారు. ఏసీబీ డీఎస్పీ ఆనంద్ ఆధ్వర్యంలో ఈ తనిఖీలు చేపట్టారు. శ్రీనివాస్ రెడ్డి ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారన్న ఆరోపణలపై కేసు నమోదు చేసిన ఏసీబీ ఆయనకు సంబంధించిన ఇళ్లు, ఇతర ప్రాంతాల్లో ఆస్తుల పత్రాలు, బ్యాంకు లావాదేవీలు, నగదు, విలువైన వస్తువులకు సంబంధించిన వివరాలను పరిశీలించారు. ఈ మేరకు శ్రీనివాస్ రెడ్డికి సంబంధించి ఒకేసారి 15 ప్రాంతాల్లో ఏకకాలంలో తనిఖీలు చేపట్టారు. ఇప్పటివరకు చిక్కిన వారెందరో : అధికారాన్ని అడ్డం పెట్టుకుని అక్రమంగా సంపాదించిన ప్రభుత్వ ఉద్యోగుల గుండెల్లో ఏడాది కాలంగా అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) గుబులు పుట్టిస్తోంది. ఈ జాబితాలోనే డీఎస్పీ భీంరెడ్డి, టీజీ రెడ్‌కో డివిజనల్ ఇంజనీర్ ముత్యం వెంకటరమణ, ఆర్‌అండ్‌బీ ఈఎస్సీ మోహన్ నాయక్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ డిప్యూటీ డైరెక్టర్ సుంకరి నరహరి రావు, హెచ్ఎండీఏ చీఫ్ ఇంజనీర్ బాచు రవీందర్, హైదరాబాద్ జలమండలి జనరల్ మేనేజర్ సగ్గం అనంత లక్ష్మి కుమార్ వంటి అధికారులు వందల కోట్ల అవినీతికి పాల్పడి ఏసీబీకి చిక్కారు. వీరి దగ్గర తవ్వే కొద్ది వందల కోట్లు బయటపడ్డాయి. ఈ క్రమంలో ఈ దాడులు జరుగుతూనే ఉన్నాయి.

# అమిత్ షా అధ్యక్షతన సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశం

మొదటి పేజీ తరువాయి...

ఏర్పాటు ప్రతిపాదించిన చేసారు. తిరుపతి నుంచి కాశీ, అయోధ్య, చార్‌ధామ్ వరకు ఉమ్మడి ఆధ్యాత్మిక పర్యాటక సర్క్యూట్ ఏర్పాటు చేయాలని కోరిన ముఖ్యమంత్రి దేశ జీడీపీలో దక్షిణాది రాష్ట్రాల వాటా సుమారు 31 శాతం ఉందన్నారు. 2047 నాటికి దక్షిణాది ఆర్థిక వ్యవస్థ 10 ట్రిలియన్ డాలర్లకు చేరే అవకాశం ఉందని వెల్లడించారు. వికసిత్ భారత్ నిర్మాణంలో దక్షిణాది కీలక ఆర్థిక శక్తిగా ఎదగాలనీ ప్రసంగంలో పేర్కొన్న సీఎం, విభజన చట్టంలోని షెడ్యూల్ 9, 10 సంస్థలు 12 ఏళ్లుగా ఇంకా విభజనకు నోచుకోలేదనీ వెల్లడించారు. కావేరి నదుల అనుసంధానంతో 500 టీఎంసీలకు పైగా నీటిని మళ్లించే ప్రతిపాదన చేసిన సీఎం, గోదావరి, కావేరి అనుసంధానంతో తమిళనాడు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని వ్యాఖ్యానించారు. ఏపీ, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు కలిసి నదీ జలాలపై సమన్వయంతో ముందుకు సాగాలని కోరారు. గంగా, కావేరి నదుల అనుసంధానానికి దీర్ఘకాలిక జాతీయ ప్రణాళిక అవసరం అన్న చంద్రబాబు, నదుల అనుసంధానంపై కాలపరిమితితో కూడిన డీపీఆర్‌లు, అనుమతులు ఇవ్వాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగాన్ని కొనియాడిన దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులు దక్షిణాది రాష్ట్రాల సమగ్రాభివృద్ధి గురించి ఎంతో విజన్ తో మాట్లాడారని పేర్కొన్నారు. విశాల దృక్పథంతో అన్ని రాష్ట్రాల అభివృద్ధి గురించి మాట్లాడారని ప్రశంసించిన కర్ణాటక సీఎం డీకే శివకుమార్.

# పిల్లలపై ఎలాంటి ఒత్తిడి పడకూడదు

మొదటి పేజీ తరువాయి...

అవసరాన్ని ప్రస్తావించింది. త్రిభాషా విధానాన్ని ప్రవేశపెట్టడంలో తప్పు లేదని, అయితే దానిని అమలు చేస్తున్న తీరుపైనే పిటిషనర్లు ఆందోళన వ్యక్తం చేశారని తెలిపింది. ఈ మేరకు సీజేఐ జస్టిస్ సూర్య కాంత్, న్యాయమూర్తులు జస్టిస్ జాయ్‌మాల్యా బాగ్చీ, జస్టిస్ వి. మోహనాలతో కూడిన సుప్రీం ధర్మాసనం అభిప్రాయపడింది.

"త్రిభాషా విధానంపై విద్యార్థులకు ఉన్న సమస్యలలో కొన్నింటిని పునఃపరిశీలించాలి. ఎప్పటికైనా త్రిభాషా విధానాన్ని ప్రవేశపెట్టాల్సిందేనన్న విషయంలో ఎలాంటి సందేహం లేదు. అందులో తప్పు కూడా ఏమీ లేదు. కానీ త్రిభాషా విధానం అమలులో ఎదురవుతున్న ఆటంకాలు, సమస్యలకు పరిష్కారం కనుక్కోవడంపై దృష్టి సారించాలి. అందుబాటులో ఉన్న భాషా ఎంపికలకు సంబంధించి తగిన మానవ వనరుల వ్యవస్థను ఎలా నిర్మించాలనేది పరిగణనలోకి తీసుకోవాల్సిన అంశాలలో ఒకటి. ఒకవేళ ఆరో తరగతిని త్రిభాషా విధానానికి ప్రారంభ దశగా ఎంచుకున్నట్లయితే ఈ ఏడాది ఆరో క్లాస్ విద్యార్థులకు కొంత వెసులుబాటు కల్పించాలి. వచ్చే ఏడాది నుంచి త్రిభాషా విధానాన్ని ప్రవేశపెట్టాలి. అంతేకాకుండా ఈ విధానాన్ని అసలు 6వ తరగతి నుంచి ప్రారంభించాలా? లేక ప్రాథమిక స్థాయిలోనే 3 లేదా 4వ తరగతి నుంచే అమలు చేయాలా? అనే విషయాన్ని కూడా పునరాలోచించాలి." అని కేంద్రం తరఫున వాదిస్తున్న అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటికు ధర్మాసనం తెలిపింది.

త్రిభాషా విధానం అమలు సముచితంగా జరగాలి : సుప్రీంకోర్టు

ఇంగ్లీష్‌ను మాతృభాషగా పరిగణించాలా? విదేశీ భాషగా పరిగణించాలా? అనేది కూడా ఒక ఆందోళనకరమైన అంశమని సుప్రీంకోర్టు ధర్మాసనం అభిప్రాయపడింది. భారత ప్రభుత్వం తరపున, సీబీఎస్ఈతో పాటు ఇతర విద్యా బోర్డులలో ఏం జరుగుతుందో కూడా



మీరు (కేంద్రం తరపున వాదిస్తున్న ఐశ్వర్య భాటినుద్దేశించి) గమనించాలని కోరింది. సీబీఎస్ఈ త్రిభాషా విధానం అమలు సముచితంగా జరిగేలా చూసుకోవాలని సూచించింది. ఈ విషయంలో పిల్లలపై ఎలాంటి ఒత్తిడి పడాలని తాము కోరుకోవడం లేదన్నారు.

జులై 1 నుంచి 9వ తరగతి విద్యార్థులు రెండు భారతీయ భాషలతో సహా మొత్తం మూడు భాషలను తప్పనిసరిగా అభ్యసించాలన్న సీబీఎస్ఈ విధానాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పలు పిటిషన్లపై అత్యున్నత న్యాయస్థానం గురువారం విచారణ చేపట్టింది. ఈ విచారణ ప్రారంభంలో కొంతమంది పిటిషనర్ల తరపున హాజరైన సీనియర్ న్యాయవాది ఆనంద్ గ్రోవర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ అంశం మూడు భాషలకు సంబంధించినదని, తమ ఆందోళన ప్రధానంగా ఆరో తరగతి విద్యార్థుల గురించేనని ధర్మాసనానికి తెలిపారు. 6– 8వ తరగతుల వరకు పాఠ్యప్రణాళికను రూపొందించే అధికారం లేదా పరిధి సీబీఎస్ఈకి లేదని, ఆ బాధ్యత ఎన్‌సీఈఆర్‌టీకి ఉంటుందని పేర్కొన్నారు. త్రిభాష బోధన కోసం అర్హత కలిగిన ఉపాధ్యాయులు ఉండాలని గ్రోవర్ అన్నారు.

**'అన్ని భాషలను గౌరవించాలి'**

"సీబీఎస్ఈ ఏదైనా భాషను ప్రవేశపెడుతున్నట్లయితే ఉపాధ్యాయుల కోసం కూడా ప్రణాళిక కలిగి ఉండాలి. అది వారి బాధ్యతే. పాఠశాలలు తప్పులు చేస్తే వాటిని నిలదీస్తాం. సీబీఎస్ఈ 23 భాషల ఎంపిక అవకాశాలను కల్పించింది. ప్రాంతీయ భాషల పట్ల మనకు ఎలాంటి న్యూనతా భావం ఉండకూడదు. ఇతర భాషల మాదిరిగానే మనం ఈ భాషలన్నింటినీ గౌరవించాలి. త్రిభాషా విధానాన్ని ప్రవేశపెట్టినప్పుడు కొన్ని సందేహాలు కలగడం సహజం. త్రిభాషా విధానం అమలులో ఏవైనా సమస్యలు తలెత్తినప్పుడు సిఫార్సులు చేయడానికి, పరిష్కారాలను కనుగొనడానికి మేమే స్వయంగా ఒక నిపుణుల కమిటీని ఏర్పాటు చేస్తాం. లేదంటే ప్రభుత్వాన్ని ఒక కమిటీని ఏర్పాటు చేయమని కోరుతాం." అని సుప్రీంకోర్టు ధర్మాసనం వ్యాఖ్యానించింది.

**భాష అనేది ఒక సంస్కృతికి వాహకం : అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య**

ఈ వ్యాఖ్యలకు కేంద్రం తరపున వాదిస్తున్న అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటి బదులిచ్చారు. తాము విద్యార్థులకు సాధ్యమైనంత మద్దతు ఇవ్వాలనుకుంటున్నామని తెలిపారు. ఈ విషయంలో వేలాది మంది నిపుణులను సంప్రదించినట్లు పేర్కొన్నారు. "దేశంలోని విద్యా బోర్డులలో సీబీఎస్ ఒకటి. మొత్తం 7.5 లక్షల పాఠశాలల్లో సుమారు 33,000 స్కూల్స్ దీని పరిధిలో ఉన్నాయి. దేశంలోని పాఠశాలల్లో సుమారు 4.45 శాతం సీబీఎస్ఈ పాఠశాలలే. వీటిలో 99.19 శాతం పాఠశాలలు ఇప్పటికే రెండు స్థానిక భాషల విధానాన్ని పాటిస్తున్నాయి. భాష అనేది ఒక సంస్కృతికి వాహకం." అని ఐశ్వర్య పేర్కొన్నారు.

అయితే ఐశ్వర్య భాటి 'స్థానిక' అనే పదం వాడడంపై తనకు వ్యక్తిగతంగా తీవ్ర అభ్యంతరం ఉందని న్యాయమూర్తి జస్టిస్ బాగ్చీ పేర్కొన్నారు. ఈ పదంలో వలసవాద ఛాయలు ఉన్నాయని, అందుకు బదులుగా దేశీయ అనే పదాన్ని వాడాలని సూచించారు. విధాన రూపకర్తలు తాము ఉపయోగించిన పదాల పట్ల స్పృహతో ఉండాలని అభిప్రాయపడ్డారు.

# 22ఏ సమస్యపై ప్రతి ఫిర్యాదుకు పరిష్కారం

మొదటి పేజీ తరువాయి...

వస్తున్న కాల్స్, వాటి పరిష్కారం, ఏయే సమస్యలపై ఎక్కువగా ఫిర్యాదులు వస్తున్నాయి, వచ్చిన కాల్స్‌కు ఎలాంటి సమాచారం అందిస్తున్నారు తదితర అంశాలపై బుధవారం అధికారులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో మంత్రి గారు సమీక్షించారు. నాలుగు జిల్లాల్లో 22ఏ అంశంపై ప్రస్తుత పరిస్థితి, దరఖాస్తుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు సుమారు 400 కాల్స్ వచ్చినట్లు ఈ సందర్భంగా అధికారులు మంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కాల్ సెంటర్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదును నమోదు చేసి వదిలేయకుండా, దరఖాస్తుదారుడి పూర్తి వివరాలను ఎప్పటికప్పుడు సంబంధిత తహసీల్దార్, ఆర్డీవో, సబ్‌రిజిస్ట్రార్ తదితర అధికారులకు పంపించాలని ఆదేశించారు. ఆ సమస్య పరిష్కారమయ్యే వరకు దాని పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ాల్ సెంటర్ నుంచి ఆన్‌లైన్‌లో ఫిర్యాదు స్వీకరించిన అధికారులు తక్షణమే స్పందించాలని ఆదేశించారు. వచ్చిన ఫిర్యాదుపై నిజానిజాలను నిర్ధారించి, దరఖాస్తుదారు పేర్కొన్న సమస్య వాస్తవమా? భూమి 22ఏ జాబితాలోకి ఎందుకు వచ్చింది? దరఖాస్తుదారుడికి అర్హత ఉందా? అనే అంశాలను క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించాలని సూచించారు. పరిశీలన అనంతరం స్పష్టమైన కారణాలతో నిర్ణయం తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు తమ సమస్యను చెప్పిన తర్వాత పరిష్కారం కోసం మళ్లీ మళ్లీ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా చూడాలని స్పష్టం చేశారు. ఇప్పటికే సబ్‌రిజిస్ట్రార్లు, తహసీల్దార్లు, ఆర్డీవోలు, కలెక్టర్ల స్థాయిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులతో పాటు, గడచిన రెండు మూడు రోజుల్లో కొత్తగా వచ్చిన దరఖాస్తులను కూడా వెంటనే పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు. ఇకపై కొత్తగా వచ్చే దరఖాస్తులు పెండింగ్‌లో పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. 2ఏ సమస్య పరిష్కారాన్ని ప్రత్యేక టాస్క్‌గా తీసుకుని అధికారులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ పనిచేయాలని మంత్రి ఆదేశించారు. రెవెన్యూ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రెవెన్యూ కార్యాలయానికి వచ్చిన వ్యక్తి తన సమస్య పరిష్కారమవుతుందనే నమ్మకంతో బయటకు వెళ్లాలి. వచ్చిన దరఖాస్తును మరో కార్యాలయానికి పంపించి చేతులు దులుపుకోకండి. చివరి వరకు పర్యవేక్షించండి. మీ పనితీరుతో ప్రజల అభిమానాన్ని చూరగొనండి' అని అధికారులకు సూచించారు. అధికారులు సొంత నిర్ణయాలతో ప్రజలకు ఇబ్బంది కలిగించకూడదని, ప్రభుత్వ ఆలోచనలు, విధానాలకు అనుగుణంగా పనిచేయాలని స్పష్టం చేశారు.

# హనుమకొండలో ఘనంగా TOSA--OASISCON 2026 ఆర్థోపెడిక్ సదస్సు

**హనుమకొండ / పవర్ దినపత్రిక:**



హనుమకొండలోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో TOSA--OASISCON 2026 ఆర్థోపెడిక్ సదస్సు వివరాలను నిర్వాహకులు వెల్లడించారు.

?తెలంగాణ ఆర్థోపెడిక్ సర్జన్స్ అసోసియేషన్ (TOSA) ఆధ్వర్యంలో, వరంగల్ ఆర్థోపెడిక్ సర్జన్స్ అసోసియేషన్ (WOSA) సహకారంతో Orthopaedic Association of South Indian States Conference -- TOSA--OASISCON 2026 నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా డా. పెసరు విజయచందర్ రెడ్డి మాట్లాడుతూ, ఆగస్టు 21న సాయంత్రం 5:30 గంటలకు హనుమకొండలోని కాళోజీ కళాక్షేత్రంలో TOSA--OASISCON 2026 సదస్సు ప్రారంభం కానుందని తెలిపారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి సుమారు 1,000 మంది ఆర్థోపెడిక్ వైద్యులు ఈ ప్రతిష్టాత్మక సదస్సులో పాల్గొంటున్నారని చెప్పారు. సదస్సులో సుమారు 295 మంది ప్రముఖ స్పీకర్లు పాల్గొని ఆధునిక ఆర్థోపెడిక్ వైద్యంలో వస్తున్న నూతన సాంకేతికతలు, చికిత్సా విధానాలు, తమ అనుభవాలను వైద్యులతో పంచుకోనున్నారని తెలిపారు.

**డా. విజయచందర్ రెడ్డి OASIS అధ్యక్షుడిగా బాధ్యతలు:**

ఈ సందర్భంగా OASIS సెక్రటరీ జనరల్ డా. కె. రామ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు డా. పెసరు విజయచందర్ రెడ్డి Orthopaedic Association of South Indian States (OASIS) అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించనున్నారని తెలిపారు. ముఖ్యంగా ఆర్థ్రోప్లాస్టీ, రోబోటిక్ నీ రీప్లేస్‌మెంట్, క్లిష్టమైన ఆర్థోపెడిక్ శస్త్రచికిత్సలు, హ్యాండ్ సర్జరీ, మైక్రో సర్జరీ వంటి అధునాతన వైద్య అంశాలపై నిపుణుల చర్చలు, ప్రదర్శనలు, హ్యాండ్స్-ఆన్ ట్రైనింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే వన్-డే సీఎంఈ కార్యక్రమం కూడా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. దక్షిణ భారతదేశంలోని ఆర్థోపెడిక్ సర్జన్లకు OASIS ఒక ప్రతిష్టాత్మక వేదిక అని, ఈ సంస్థకు అధ్యక్షుడిగా డా. పెసరు విజయచందర్ రెడ్డి బాధ్యతలు చేపట్టడం వరంగల్‌తో పాటు తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణమని పేర్కొన్నారు. ఆర్థోపెడిక్ వైద్య రంగంలో డా. విజయచందర్ రెడ్డి సుదీర్ఘకాలంగా అందిస్తున్న సేవలు, వైద్య విద్యా రంగంలో చేసిన కృషి, ఆర్థోపెడిక్ సర్జన్ల అభివృద్ధికి అందిస్తున్న సహకారం అభినందనీయమని డా. రామ్‌కుమార్ రెడ్డి తెలిపారు. ఆయన నాయకత్వంలో OASIS మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ ఐఏఎస్ హాజరుకానున్నారు. OASIS అధ్యక్షులు కృష్ణ గోపాల్ ఆర్, OASIS సెక్రటరీ జనరల్ బి.ఎన్. రోషన్ కుమార్ గౌరవ అతిథులుగా పాల్గొననున్నారు. అలాగే TOSA--OASISCON 2026 ముగింపు సమావేశానికి వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద మరియు వరంగల్ కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్వేత పాల్గొనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. దేశవ్యాప్తంగా సుమారు 1,000 మంది ఆర్థోపెడిక్ వైద్యులు పాల్గొంటున్న ఈ సదస్సు ద్వారా ఆధునిక ఆర్థోపెడిక్ వైద్యంలో నూతన సాంకేతికతలు, రోబోటిక్ సర్జరీ, ఆర్థ్రోప్లాస్టీ, హ్యాండ్ మరియు మైక్రో సర్జరీ తదితర రంగాల్లో జ్ఞాన మార్పిడి మరింత బలోపేతం కానుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో TOSA--OASISCON కో-ఆర్గనైజింగ్ చైర్మన్ డా. పి. సుధీర్ కుమార్, ప్రముఖ సీనియర్ ఆర్థోపెడిక్ వైద్యులు డా. వద్దిరాజు రాకేష్, డా. ఎన్. శ్రీనివాస్ రెడ్డి, డా. శిరీష్, డా. ఉత్తమ్ వైద్య గట్టు తదితరులు పాల్గొన్నారు.

**– ఇర్సడ్ల వంశీకృష్ణ, రిపోర్టర్, పవర్ దినపత్రిక.**

# హన్మకొండలో ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 82వ జయంతి వేడుకలు








**డీసీసీ భవన్, ఎంజీఎం సెంటర్‌లలో నివాళులర్పించిన కాంగ్రెస్ శ్రేణులు**

**ఆధునిక భారత సాంకేతిక విప్లవానికి రాజీవ్ గాంధీ గారే ఆద్యుడు: డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి**

**హన్మకొండ / పవర్ దినపత్రిక:**

భారతదేశ మాజీ ప్రధానమంత్రి, భారతరత్న రాజీవ్ గాంధీ గారి 82వ జయంతి వేడుకలను హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి నేతృత్వంలో హన్మకొండలోని డీసీసీ కార్యాలయం మరియు ఎంజీఎం సెంటర్లలో ఈ జయంతి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి.

ఈ సందర్భంగా డీసీసీ భవన్‌లో ఆయన చిత్రపటానికి, ఎంజీఎం సెంటర్‌లోని రాజీవ్ గాంధీ గారి విగ్రహానికి డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ డీసీసీ అధ్యక్షుడు మహమ్మద్ అయ్యూబ్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, వర్ధన్నపేట శాసనసభ్యులు కె.ఆర్.నాగరాజు, టీపీసీసి మహిళా అధ్యక్షురాలు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ, మాజీ మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, మాజీ ఎమ్మెల్సీ పుల్లా పద్మావతి, వరంగల్ మార్కెట్ చైర్మన్ పులి ప్రియాంక, ఐవైసీ (క్రీజ) జాతీయ కార్యదర్శి శ్రీమతి సాగరిక రావు, చైర్మన్లు అజీజ్ ఖాన్, టీపీసీసి జనరల్ సెక్రటరీ బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, వివిధ అనుబంధ సంఘాల చైర్మన్లు తదితరులు కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

అనంతరం డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ.. 21వ శతాబ్దపు ఆధునిక భారతదేశ నిర్మాణానికి, దేశంలో నేడు మనం చూస్తున్న ఐటీ, టెలికాం, కంప్యూటర్ విప్లవానికి రాజీవ్ గాంధీ గారే బీజం వేశారని కొనియాడారు. రాజీవ్ గాంధీ గారి జన్మదినాన్ని దేశవ్యాప్తంగా మనం 'సద్భావనా దివస్'గా జరుపుకుంటున్నామని, దేశంలో శాంతి, ఐక్యత, మతసామరస్యాన్ని పెంపొందించడమే ఈ రోజు ముఖ్య ఉద్దేశమని అన్నారు. రాజీవ్ గాంధీ గారు కేవలం ఒక ప్రధానమంత్రి మాత్రమే కాదని, 21వ శతాబ్దపు ఆధునిక భారతదేశానికి ఆయన ఆద్యుడని స్పష్టం చేశారు. కేవలం 40 ఏళ్ల చిన్న వయస్సులోనే దేశ ప్రధానమంత్రి బాధ్యతలు స్వీకరించి, భారతదేశాన్ని ఆధునిక అగ్రరాజ్యాల సరసన నిలబెట్టేందుకు రాత్రింబవళ్లు శ్రమించిన వీరుడు ఆయన అని ప్రశంసించారు.

యువత దేశ రాజకీయాల్లో భాగస్వాములు కావాలనే ఉద్దేశ్యంతో 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించిన మహోన్నత నాయకుడని, పంచాయతీ రాజ్ వ్యవస్థ ద్వారా గ్రామాలకు అధికారాలను వికేంద్రీకరించి, మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత ఆయనకే దక్కుతుందని గుర్తుచేశారు. దేశ ఐక్యత, మతసామరస్యం కోసం తన ప్రాణాలను సైతం త్యాగం చేసిన అమరవీరుడు రాజీవ్ గాంధీ అని, ఆయన ఆశయ సాధన కోసం కాంగ్రెస్ శ్రేణులంతా కట్టుబడి పనిచేయాలని ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పిలుపునిచ్చారు.

**– ఇర్సడ్ల వంశీకృష్ణ, రిపోర్టర్, పవర్ దినపత్రిక.**



# వర్ధన్నపేటలో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**వర్ధన్నపేట / పవర్ దినపత్రిక:**

భారతరత్న, మాజీ ప్రధాన మంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ 82వ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం వర్ధన్నపేటలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు ముఖ్య అతిథిగా హాజరై రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఇర్సడ్ల వంశీకృష్ణ, రిపోర్టర్, పవర్ దినపత్రిక.**

# అమెరికాలో మృతి చెందిన వర్ధా భరత్ చంద్రరెడ్డి భౌతికకాయానికి ఘన నివాళి

**వర్ధన్నపేట / పవర్ దినపత్రిక:**

హసన్‌పర్తి మండలం గంటూరుపల్లి గ్రామానికి చెందిన వర్ధా భరత్



చంద్రరెడ్డి గారు అమెరికాలో మృతి చెందగా, 15 రోజుల అనంతరం వారి భౌతికకాయం స్వగ్రామమైన గంటూరుపల్లికి చేరుకుంది. ఈ సందర్భంగా నిర్వహించిన అంతిమయాత్రలో వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు పాల్గొని, భరత్ చంద్రరెడ్డి గారి భౌతికకాయానికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. భరత్ చంద్రరెడ్డి గారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు.

**ఇర్సడ్ల వంశీకృష్ణ, రిపోర్టర్, పవర్ దినపత్రిక**

# ప్రభుత్వ పాలిటెక్నిక్ సమస్యల పరిష్కారానికి కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని కలిసి విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

**(పవర్ -- హన్మకొండ)**



వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు ఇ.వి. శ్రీనివాస్ రావు, ప్రధాన కార్యదర్శి మేకల అక్షయ్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులు, అధ్యాపకులు, ఉద్యోగులు మరియు పూర్వ విద్యార్థులు సమర్పించిన వినతిపత్రాన్ని అందజేశారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యార్థులు, లెక్చరర్లు మరియు పూర్వ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి హైదరాబాద్‌లో కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని కలిసి వినతి పత్రాన్ని అందజేసి సమస్యల పరిష్కారానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాలిటెక్నిక్‌లకు సంబంధించిన జీవో 97 విషయంలో విద్యార్థులు, అధ్యాపకులు మరియు పూర్వ విద్యార్థుల్లో నెలకొన్న అపోహలను నివృత్తి చేసి, స్పష్టత ఇవ్వాలని నాయిని రాజేందర్ రెడ్డి మంత్రివర్యులను కోరారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ వ్యవస్థ బలోపేతం, విద్యార్థుల భవిష్యత్తు పరిరక్షణ, కళాశాలల అభివృద్ధి, అధ్యాపకుల ప్రయోజనాల పరిరక్షణకు ప్రభుత్వం సానుకూలంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాలిటెక్నిక్‌ల అభివృద్ధి, సాంకేతిక విద్య బలోపేతం మరియు విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రభుత్వం సానుకూల దృక్పథంతో చర్యలు తీసుకుంటుందని నాయిని రాజేందర్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

**– ఇర్సడ్ల వంశీకృష్ణ, రిపోర్టర్, పవర్ దినపత్రిక.**



# ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు డా. పెసరు విజయచందర్ రెడ్డి OASIS అధ్యక్ష బాధ్యతలు

### – వరంగల్ పోలీస్ కమిషనర్ శ్వేత గారిని ఆహ్వానించిన వైద్య బృందం

పవర్ -- హన్మకొండ

హన్మకొండలోని కాళోజీ కళాక్షేత్రంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న TOSA--OASISCON 2026 ఆర్థోపెడిక్ సదస్సుకు హాజరుకావాల్సిందిగా వరంగల్ పోలీస్ కమిషనర్ శ్రీమతి శ్వేత గారిని వైద్యుల నిర్వాహక బృందం ఆహ్వానించింది. గురువారం కమిషనర్ కార్యాలయంలో సీపీని మర్యాదపూర్వకంగా కలిసి, సదస్సుకు సంబంధించిన ఆహ్వాన పత్రికను అందజేశారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్, ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు డా. పెసరు విజయచందర్ రెడ్డి Orthopaedic Association of South Indian States (OASIS) అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించనున్న నేపథ్యంలో... ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా హాజరుకావాలని వారు సీపీని కోరారు.

ఈ కార్యక్రమంలో TOSA--OASISCON కో–ఆర్గనైజింగ్ చైర్మన్ డా. పి. సుధీర్ కుమార్, ప్రముఖ సీనియర్ ఆర్థోపెడిక్ వైద్యులు డా. వద్దిరాజు రాకేష్, డా. ఎన్. శ్రీనివాస్ రెడ్డి, డా. శిరీష్, డా. ఉత్తమ్ వైద్య గట్టు తదితరులు పాల్గొన్నారు.

– ఇర్సడ్ల వంశీకృష్ణ, రిపోర్టర్, పవర్ దినపత్రిక.



# కుటుంబ విషయాలపై రాజకీయ విమర్శలు తగవు

### – వార్తల్లోకి వస్తే ఉపేక్షించేది లేదు: వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు

పవర్ -- హన్మకొండ

హన్మకొండలోని డీసీసీ భవన్‌లో గురువారం రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కే.ఆర్. నాగరాజు మాట్లాడుతూ ప్రత్యర్థుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.పెద్దలను గౌరవించడం కాంగ్రెస్ పార్టీ సంస్కృతి అని, అయితే రాజకీయాల్లో కుటుంబ విషయాలను ప్రస్తావిస్తూ బహిరంగంగా విమర్శలు చేయడం సరికాదని ఆయన హితవు పలికారు. ఇలాంటి వ్యాఖ్యలు చేసేవారు పునరాలోచించుకోవాలని సూచించారు. గతంలో పార్టీ పెద్దల సూచన మేరకు తాము మౌనంగా ఉన్నామని, కానీ ముఖ్యమంత్రి, మంత్రులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులపై అనుచిత వ్యాఖ్యానాలు చేస్తే మాత్రం ఇకపై ఊరుకునేది లేదని ఎమ్మెల్యే నాగరాజు హెచ్చరించారు. పరస్పర గౌరవంతో అందరూ పార్టీ బలోపేతం కోసం కలిసికట్టుగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.

– ఇర్సడ్ల వంశీకృష్ణ, రిపోర్టర్, పవర్ దినపత్రిక.

# కాజీపేట కేంద్రంగా కొత్త రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలి

### – SCR జీఎంను కోరిన ఎంపీ డా. కడియం కావ్య

పవర్ -- హనుమకొండ

చారిత్రాత్మక కాజీపేట జంక్షన్‌ను కేంద్రంగా చేసుకుని కొత్త రైల్వే డివిజన్‌ను ఏర్పాటు చేయాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డా. కడియం కావ్య దక్షిణ మధ్య రైల్వే (SCR) జనరల్ మేనేజర్‌ను గట్టిగా కోరారు. గురువారం సికింద్రాబాద్‌లోని SCR ప్రధాన కార్యాలయంలో జీఎంను స్వయంగా కలిసిన ఆమె, ఇందుకు సంబంధించిన వినతిపత్రం అందజేసి డిమాండ్ ఆవశ్యకతను వివరించారు.కాజీపేట డివిజన్ ఏర్పాటు ఈ ప్రాంత ప్రజల, రైల్వే ఉద్యోగుల



దశాబ్దాల కల అని ఎంపీ స్పష్టం చేశారు. బల్లార్షా--కాజీపేట, కాజీపేట--విజయవాడ, కరీంనగర్, మణుగూరు మార్గాల ద్వారా బొగ్గు, సిమెంట్, మిర్చి, గ్రానైట్ రవాణాలో ఈ ప్రాంతం కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. సికింద్రాబాద్ డివిజన్‌పై పెరుగుతున్న ట్రాఫిక్, పరిపాలనా భారాన్ని తగ్గించడానికి కాజీపేట డివిజన్ ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.కొత్త డివిజన్ ఏర్పాటుతో వరంగల్--కాజీపేట ప్రాంతంలో మౌలిక వసతులు మెరుగుపడి, స్థానిక ఆర్థికాభివృద్ధికి ఊతమిస్తుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న రైల్వే పునర్వ్యవస్థీకరణ ప్రక్రియలో కాజీపేటకు ప్రాధాన్యత ఇవ్వాలని, దీనిపై రైల్వే శాఖ సానుకూల నిర్ణయం తీసుకునేలా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని ఎంపీ జీఎంను అభ్యర్థించారు.

– ఇర్సడ్ల వంశీకృష్ణ, రిపోర్టర్, పవర్ దినపత్రిక.

# Tributes to Rajiv Gandhi on His Birth AnniversaryRajiv Gandhi was an inspiration to the youth of India







### Dr. Perumandla Ramakrishna

**Hanamkonda, August 20:**

The birth anniversary programme of former Prime Minister and Bharat Ratna Sri Rajiv Gandhi was held at the Congress Party DCC Bhavan in Hanamkonda under the leadership of Congress Party District President Sri Inugala Venkata Ramareddy. MLA Sri Nagaraju attended the programme as the chief guest. Several Congress Party leaders, workers and supporters also participated in the programme.On the occasion, senior Congress leader and Chairman of Ramakrishna Charitable Trust, Dr. Perumandla Ramakrishna, paid floral tributes to the portrait of Rajiv Gandhi.Speaking on the occasion, Dr. Perumandla Ramakrishna said that Rajiv Gandhi was a visionary leader who firmly believed that the future of India rested in the hands of its youth. His contribution to the development of technology and the building of a modern India would always be remembered, he said.He stated that Rajiv Gandhi's efforts to promote the computer and telecommunications sectors laid a strong foundation for India's progress and helped move the country towards the 21st century. He also worked to provide greater opportunities for the youth to participate in politics and nation-building.Dr. Perumandla Ramakrishna called upon everyone to remember Rajiv Gandhi's contributions towards national unity, democratic values, peace and technological development.He said that carrying forward Rajiv Gandhi's vision and ideals would be the true tribute to his memory.Dr. Perumandla RamakrishnaSenior Leader, Indian National CongressChairman, Ramakrishna Charitable Trust

# సీఎం రేవంత్ రెడ్డి గారిపై , సీనియర్ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి గారిపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు: డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ

ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారిపై, అలాగే సీనియర్ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి గారిపై కొండా సుస్మిత గారు చేసిన అనుచిత వ్యాఖ్యలు సముచితం కావు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులపై వ్యక్తిగత విమర్శలు చేయడం పార్టీ సంస్కృతికి, క్రమశిక్షణకు విరుద్ధం.ఏమైనా సమస్యలు ఉంటే కుటుంబంలోనే, సంబంధిత నాయకులు మరియు పెద్దలతో మాట్లాడుకొని సామరస్యంగా సమస్యలను పరిష్కరించుకోవాలి. అంతేకానీ సమస్యలను బహిరంగంగా రోడ్డుపైకి తీసుకువచ్చి, పార్టీ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైన పద్ధతి కాదు.కాంగ్రెస్ పార్టీకి క్రమశిక్షణ, నాయకత్వాన్ని గౌరవించడం అత్యంత ముఖ్యమైన విలువలు. పార్టీ వేదికపై



లేదా పార్టీ నాయకులపై ఎవరైనా అనుచిత వ్యాఖ్యలు చేస్తే, పార్టీ అధిష్ఠానం తగిన విధంగా పరిశీలించి క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పార్టీ ఐక్యతను కాపాడుతూ, ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వాన్ని మరియు సీనియర్ నాయకులను గౌరవించాలి.

డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ